# శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** దేశాయిపల్లి 'ఎక్స్' రోడ్, లో గల శ్రీ అక్షర గ్రామర్ స్కూల్ ప్రాంగణంలో 26 జనవరి 2026న భారత గణతంత్ర దినోత్సవం (77వ రిపబ్లిక్ డే) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ జీహెచ్ఎం శ్రీ నరసింహారెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం భారత ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని, రాజ్యాంగం అందించిన హక్కులు బాధ్యతలను ప్రతి పౌరుడు అవగాహనతో పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వేచ్ఛా సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేటి స్వేచ్ఛా భారతదేశం ఏర్పడిందని, ఆ త్యాగాలను విద్యార్థులు మరియు యువత ఎప్పటికీ గుర్తుంచుకోవాలని వారు అన్నారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో పాఠశాలల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యను అందిస్తూ, విద్యార్థులను సమగ్ర వ్యక్తిత్వంతో తీర్చిదిద్దుతున్న శ్రీ అక్షర గ్రామర్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో దేశంపై ప్రేమ, రాజ్యాంగంపై గౌరవం మరింత బలపడుతుందని తెలిపారు ఈ వేడుకల్లో దేశాయిపల్లి సర్పంచ్ మన్నెమ్మ భీమయ్య, మాజీ సర్పంచ్ రఘు యాదవ్, పాఠశాల చైర్మన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ కె. ప్రహ్లాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఉపాధ్యాయులు రాజు సువర్ణ, రాధ, ప్రవళిక, కృష్ణమ్మ, మనీషా, సజీదా, అస్మిత, కవిత, నాగలక్ష్మి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమానికి శోభను చేకూర్చారు. భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, స్వేచ్ఛా సమరయోధుల త్యాగాలు, బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాల్సిన అవసరం పై అతిథులు సందేశాలు ఇచ్చారు. రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## ఎంతో మంది త్యాగాల ఫలితమే గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి నియోజక వర్గం ప్రజలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజక వర్గంలో వెల్దండ, ఆమనగల్లు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎన్నో త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సాధించిన భారతదేశం, రాజ్యాంగం అమలులోకి వచ్చి సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం కల్పించిందని గుర్తుచేశారు. రాజ్యాంగ విలువలకు అనుగుణంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

## పడకల్ గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు తదనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన మీటింగ్లో సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని మరియు పాఠశాలలను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సహకారంతో మండలంలోనే పడకల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతనని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ఉపసర్పంచ్ జినుకుంట రాఘవేందర్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని మాధారం గ్రామానికి చెందిన ఇప్పలపల్లి చెన్నయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ద్యాప యువసేన సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మహమ్మదాబాద్ మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు తాసిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో కార్యాలయంలో మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ కార్యాలయంలో పలు గ్రామపంచాయతీ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు నంచర్ల సర్పంచ్ గాయత్రి దేవి గ్రామపంచాయతీ భవనంపై జెండా ఆవిష్కరణ ఘనంగా చేశారు నంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవం (77వ రిపబ్లిక్ డే) వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ గాయత్రీ దేవి ఈ కార్యక్రమాని ఉద్దేశించి మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం భారత ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుందని, రాజ్యాంగం అందించిన హక్కులుబాధ్యతలను ప్రతి విద్యార్థి అవగాహనతో పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా ఎస్ ఎస్ సి దగ్గర్లోనే ఉన్నాయి కాబట్టి ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు చెప్పిన విధంగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని తెలిపారు మన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కొని ఆడారు మాజీ సర్పంచ్ నారాయణ మాట్లాడుతూ స్వేచ్ఛా సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేటి స్వేచ్ఛా భారతదేశం ఏర్పడిందని, ఆ త్యాగాలను విద్యార్థులు మరియు అత్యంత కీలకమని పేర్కొన అభినందనీయమని ప్రశంసిహాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కె.ఎం నారాయణ మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ అంబిక, డిప్యూటీ సర్పంచ్ గున్ని సుమిత్ర, గ్రామ పెద్దలు వార్డ్ నెంబర్స్ యువజన సంఘాల నాయకులు ఎన్ సిసి క్రికెట్ క్లబ్ నెంబర్స్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

# డబ్బులు చూసి కాదు వ్యక్తిని చూసి ఓటెయ్యాలి

**సేవ చేయాలనే వారికి అర్హత లేదా**

**డివిజన్‌అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకోండి.**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయాలంటే లక్షలాది రూపాయలు ఉంటేనే పోటీ చేయాలనే వాదనలు వినిపిస్తున్నాయి. సేవ చేయాలనే వారికి చేతిలో డబ్బు లేక పోటీ చేసే అర్హత కోల్పోతున్నారు. నిజమైన సేవ చేసే నాయకున్ని. డివిజన్ అభివృద్ధికి పాటుపడే నాయకున్ని. ప్రజల సమస్యలే తన సమస్యగా భావించి తన డివిజన్ లో ఉన్న ప్రతి గడపలో ఏ సమస్య ఉన్న నేనున్నానంటూ ముందుకు వచ్చి సమస్యను పరిష్కరిస్తారో అలాంటి ప్రజా నాయకుడిని ఎన్నుకోవాలి. అలా ఎన్నుకోవాలంటే రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటుకు నోటు లేకుండా ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన ఉన్న వ్యక్తిని కార్పొరేటర్ గా ఎన్నుకోవాలని. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ట్రెజరర్, మన చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు ఇందారపు సునీత అన్నారు. ఐదేళ్లకొకసారి వచ్చే ఎన్నికల్లో ఓట్ల కోసం నోట్లు చూపుతూ మద్యం పంచుతూ ఓట్లు అడిగిన నాయకులు ఎన్నికలో గెలిచాక మనల్ని గాని, మన డివిజన్ సమస్యలు గానీ పట్టించుకో పోగా సమస్యల కోసం గెలిచిన నాయకుని ఇంటి చుట్టూ తిరిగి తిరిగి ఇబ్బందులు పడుడే తప్ప మరొకటి లేదన్నారు. సేవ చేయాలనే వ్యక్తికి రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా పోటీ చేస్తున్న వ్యక్తులకు మద్దతుగా నిలబడి గెలిపించుకుంటే డివిజన్ అభివృద్ధి జరుగుతుందని ఆమె తెలిపారు. ఎన్నికల్లో ఖర్చుపెట్టిన నాయకుడు మళ్లీ ఎలా సంపాదించాలో ఆలోచిస్తాడే తప్ప అభివృద్ధి కోసం ఆలోచించడని అన్నారు. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో తమ ఓటుతో మంచి నాయకునికి ఎన్నుకోవాలని. ఎన్నుకునే ఆయుధం ఓటు అని. ఓటర్లకు ఇందారపు సునీత సూచించారు.

## ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

**రామగుండం 43వ డివిజన్‌లో**

**ఆరు సీసీ కెమెరాల ప్రారంభం**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని సామాజిక కార్యకర్త మద్దెల దినేష్ పేర్కొన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ఆయన అన్నారు. బుధవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ఉమ్మడి 43వ డివిజన్ గణేష్ యువ మిత్ర మండలి మండపం సమీపంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఆరు సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ కెమెరాలను దాత మేదరి శ్రీనివాస్ గారి సహకారంతో సుమారు రూ.60 వేల వ్యయంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికత ప్రజల రక్షణకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు. నగరంలో, డివిజన్‌లో నేరాలు తగ్గించేందుకు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు సీసీ కెమెరాలు దోహదపడతాయని తెలిపారు. ప్రతి డివిజన్‌లో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కెమెరాల ఏర్పాటు చేయాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ నిరంతరం ప్రజలకు అండగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన మేదరి శ్రీనివాస్‌ను డివిజన్ పెద్దమనుషులు, స్థానిక యువత శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెరుక శ్రీనివాస్, తలపల్లి రవి, మద్దెల రామస్వామి, బొడ్డు రమేష్, కలవేన సతీష్, మోర అశోక్, వడ్లకొండ ఆకాష్ గౌడ్, సౌజన్య, శ్రీలత, కల్పన, సింగం శ్రీనివాస్, సతీష్, లెనిన్, మండల శ్రీనివాస్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి 33వ డివిజన్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టిపిసి పట్టణ పరిధిలోని 33వ డివిజన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ 33వ డివిజన్ యువ నాయకులు మెరుగు అభిషేక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ పాషా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి, రాజ్యాంగ విలువలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం దేశ గౌరవం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐతో కలిసి పోటీ చేయాలి

**కాంగ్రెస్‌కు సీపీఐ జాతీయ నేత చాడా వెంకట్ రెడ్డి పిలుపు**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఐతో కలిసి పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకోవాలని సీపీఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో నిర్వహించిన సీపీఐ నగర సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ మిత్రపక్షంగా సహకరించడం వల్లే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. అదే ఐక్యతను కొనసాగిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కూడా సీపీఐకి బలమైన డివిజన్లను కేటాయించాలని కాంగ్రెస్‌ను కోరారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సీపీఐ అభ్యర్థులకు స్థానిక ఎమ్మెల్యే సహకారం అందించాలని సూచించారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందని పేర్కొన్న ఆయన, బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్చి పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారని కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ప్రజా సమస్యలపై సీపీఐ ఉద్యమాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, నగర కార్యదర్శి కే. కనకరాజ్తో పాటు నగర సమితి నాయకులు పాల్గొన్నారు.

## ఎదిర పీహెచ్‌సీ వైద్యురాలికి 'బెస్ట్ ఎంప్లాయీ' అవార్డు

**రిపబ్లిక్ డే వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డా. సిందే పావనికి పురస్కారం**

**అగ్ని ధార న్యూస్ ,(ములుగు):** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న హోమియోపతి వైద్యురాలు డా. సిందే పావనికి 'బెస్ట్ ఎంప్లాయీ అవార్డు' లభించింది. జిల్లా స్థాయి రిపబ్లిక్ డే వేడుకల్లో ములుగు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును స్వీకరించారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ, విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తున్నందుకు గాను ఆమెను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఆరోగ్య రంగంలో డా. పావని అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని, ప్రభుత్వ వైద్య సేవలకు ఆమె కృషి ఎంతో ఉపయోగపడుతోందని మంత్రి సీతక్క ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆమెను అభినందించారు. ఈ అవార్డు తన సేవలకు మరింత ప్రోత్సాహంగా నిలుస్తుందని డా. పావని పేర్కొన్నారు.

## రాజ్యాంగ ఫలాలతోనే ఆత్మగౌరవ జీవనం

**నేతకాని మహార్ సేవా సంఘం వేడుకల్లో దుర్గం స్వామి**

**మంచిర్యాలలో మువ్వన్నెల పండుగ**

**రాజ్యాంగ నిర్మాతకు నీరాజనాలు**

**అగ్నిధార న్యూస్ (మంచిర్యాల),:** సమాజంలో అణగారిన వర్గాలు నేడు అనుభవిస్తున్న స్వేచ్ఛా సమానత్వాలు రాజ్యాంగ భిక్షేనని నేతకాని మహార్ సేవా సంఘం భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు దుర్గం స్వామి పేర్కొన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాలలోని 100 ఫీట్ రోడ్డు చున్నంబట్టి వద్ద భవన నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు మిన్నంటాయి. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి నేతకాని మహార్ సమాజానికి వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే నేడు మనమంతా గౌరవ మర్యాదలు పొందుతున్నామని స్పష్టం చేశారు. "రాజ్యాంగం కల్పించిన హక్కులే మనకు రక్షణ కవచాలు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావమే లక్ష్యంగా మహనీయుల ఆశయాల బాటలో పయనించాలి" అని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, అంబేద్కర్ చూపిన మార్గమే జాతికి దిక్సూచి అని కొనియాడారు. ఈ వేడుకల్లో భవన నిర్మాణ కమిటీ సభ్యులు, నేతకాని సంఘం నాయకులు , సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ కార్యాలయాలలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజక వర్గంలోనీ అమనగల్ కల్వకుర్తి వెల్దండ ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవశీ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాల కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సంబరం ఎందరో మహనీయుల త్యాగ ఫలితం. మనకోసం ప్రాణాలర్పించిన మహానుభావుల ఆత్మలకు శాంతి కలగాలి. స్వాతంత్ర్య సమరయోధులు చూపిన బాటలో మనమంతా ముందుకు సాగాలి. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ఇది, వారు చెప్పిన మాటలను గుర్తు చేసుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించేలా ముందడుగు వేద్దాం అని దేశభక్తితో మన హృదయాలను నింపుకోవలసిన సమయం ఇది అని అన్నారు మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తూనే, ప్రపంచంలోని అన్ని దేశాలకన్నా మన భారతదేశమే మిన్న అనేలా గణతంత్ర ఉత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవశీ సందర్భంగా విద్యార్థులకు బాల్ పాయింట్ పెన్నులు బహుకరణ

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలోని జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రాంగణంలో జరిగిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలో తమ ఆట పాటలతో అలరించిన విద్యార్థి విద్యార్థుల నృత్యాలు అందరిని ఆకట్టుకునే విధంగా కనబరిచిన వారి ప్రతిభను గుర్తించి 50 మంది విద్యార్థిని విద్యార్థులకు బాల్ పాయింట్ పెన్నులను పెరుమాండ్ల వాసు, సురేష్ బహుకరణ చేయడం జరిగింది నేటి బాలలే రేపటి పౌరులు కనుక విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే జ్ఞానాన్ని నేర్చుకొని మీలో ఉన్న నైపుణ్యాలను బయటికి తీసి విజ్ఞానవంతులుగా గొప్ప గొప్ప స్థానాల్లో ఉండాలని మన దేశానికి గర్వించేదగ పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో, జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ పేరుమాండ్ల లలితమ్మ, ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

